
# నవభూమి
## జిల్లా అనుబంధం
02 ఆగస్టు,2025 శనివారం పేజీలు:10
www.epaper.navabhoomi.in



# ఆర్టీఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది
- ప్రజా సమాచార అధికారి ఆర్టీఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమిబ్యూరో, ఆగస్టు 01:** జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన



సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ



స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు. అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# 54 మంది బాల కార్మికులకు విముక్తి

- ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -%శ×% విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ ముస్కాన్ %శ×% విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ -%శ×% కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 44 మంది మగ పిల్లలు, 10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని, 13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ -%శ×% లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# మంత్రి తుమ్మల వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఆర్టీఐ కమిషనర్ అయోధ్య రెడ్డి





**దమ్మపేట ఆగస్టు 1 నవభూమి:** ఆర్టిఐ ప్రధాన కమిషనర్ అయోధ్య రెడ్డి దమ్మపేట మండలం గంగులపల్లిలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ తోటను శుక్రవారం పరిశీలించారు. అంతర్ పంటలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయోధ్య రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం పై తనకు మక్కువ ఉందని రాష్ట్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముందుగా ఆయనకు దమ్మపేట తహసిల్దార్ భగవాన్ రెడ్డి ఆయనకి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసాని నాగప్రసాద్, అచ్యుతరావు, మంగేశ్వరరావు, ఎర్ర వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య ప్రవేశాలకు 11 వరకు గడువు పొడిగింపు

**ఖమ్మం, నవభూమి, ఆగస్టు 1:** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్ లైన్ ఎడ్యుకేషన్ (గతంలో ఎస్ డి ఎల్ సి ఈ) లో డిగ్రీ, పీజీ, డిప్లమా కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఈనెల 11వ తేదీ వరకు పొడిగించినట్లు స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ గోపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఏ, బీకాం జనరల్, కంప్యూటర్స్, బిబిఏ, బి ఎస్ సి మ్యాథ్స్, బ్యాచలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పిజి కోర్సుల్లో ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్ మెంట్, సోషియాలజీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్ మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎం కామ్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎన్విరాన్మెంట్ సైన్స్, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, ఎంసిఏ, డిప్లమా కోర్సుల తో పాటు మొత్తం 43 కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఆన్లైన్, ఆఫ్ లైన్ లో వాటిని స్వీకరించనున్నట్లు తెలిపారు. ఫీజు, అర్హతలు తదితర వివరాలకు అధ్యయన కేంద్రం సెల్ నెంబర్ 8008811998, కేయూ దూరవిద్య కేంద్రం వెబ్ సైట్ ఎస్ డి ఎల్ సి ఈ కేయూ. కో.ఇన్ లో సంప్రది%శీ%చాలని గోపి వివరించారు. యు జి సి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డ్, ఆన్లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ సంస్థల నిబంధనలు, యూనివర్సిటీ చట్టం మేరకు తరగతులు ఉంటాయని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ వ్యాపారవేత్తలు



**తల్లాడ నవభూమి, ఆగస్టు 1:** తల్లాడ పట్టణానికి చెందిన సరికొండ హరీష్ రాజు, లక్ష్మి కుమారి దంపతుల కుమార్తె దివ్యతో నవీన్ వివాహం గురువారం రాత్రి వైరాలోని కమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ నాయకులు, వ్యాపారవేత్తలు హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ సందర్భంగా వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, వ్యాపారవేత్తలు నంబూరి మోహన్ రావు, వేమిశెట్టి నాగన్న, సరికొండ అప్పలరాజు, అనుమోలు సర్వేశ్వరరావు, లగడపాటి నెహ్రూ, సతీష్, నంబూరి కనకదుర్గ ప్రసాద్, మణికంఠ, శ్రీను, మేహరాజ్, తదితరులు ఉన్నారు.

## రూ.14 వేలకే కాన్పు.. డాక్టర్ బిందుపల్లవి



**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** బిందు పల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ విజయవంతంగా మూడేళ్లు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ప్రముఖ ప్రసూతి స్త్రీ సంతాన సాఫల్య వైద్యురాలు బిందుపల్లవి మాట్లాడుతూ నొప్పి లేకుండా సాధారణ కాన్పు, ఆపరేషన్ ఏదైనా అన్ని ఖర్చులు కలుపుకొని రూ.14 వేలకే చేస్తామన్నారు. అందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటు ధరల్లో అందిస్తున్నారు. డాక్టర్ బిందుపల్లవి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతినెల మొదటి పది కాన్పులు రూ.14 వేలకే చేస్తామన్నారు.

# సృష్టి కర్తకు భయపడండి

- మరణం వెంటాడుతుంది
- మంచి పనులు చేయడంలో త్వరపడండి
- జమాతే ఇస్లామి హింద్ షేఖ్ అబ్దుల్ బాసిత్





**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** భూకంపాలు, సునామీలు, వరదల లాంటి పకృతి వైపరీత్యాలు మనిషి సాధించిన శాస్త్ర సాంకేతిక ప్రగతిని వెక్కిరిస్తూ మనిషి నిజ జీవితాన్ని గుర్తు చేస్తున్నాయి అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం వారం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ మేధర బస్తీ లోని మస్జిద్ ఎ వహీద్ ఆయన మాట్లాడుతూ, సృష్టి జీవరాశుల్లో అత్యుత్తమ జీవి అయిన మనిషి తన నిజ జీవితాన్ని మరచి సృష్టి కర్త ను ఆయన ఆదేశాలను ధిక్కరించి ధన సంపాదనే ధ్యేయంగా ఇష్టం వచ్చినట్లు, ఆధర్మాలకు, అన్యాయాలకు అక్రమాలకు పాలుపడంవల్ల అనేక అనర్ధాలకు దారి తీస్తుంది అని అన్నారు. ఒకవైపు సాధించిన ప్రగతి పకృతి వైపరీత్యాల వల్ల నాశనం అవుతున్నాయి. కట్టుకున్న మేడలు పేక ముక్కల్లా కులిపోతున్నాయి. మరో వైపు వింత వింత జబ్బులు ఏ క్షణానా మరణం మనల్ని ఈ లోకం నుంచి పట్టుకు పోతుందో తెలియడం లేదు. ఇంకో వైపు క్షణిక సుఖాల కోసం మానవ సంబంధాలు మంట కలిపివేస్తున్నారు. దీనంతటికీ కారణం. మనిషి సృష్టి కర్త ను గుర్తించకపోవడమేనని ఇస్లాం బోధిస్తుంది అని అన్నారు. ఈ జీవితం శాశ్వతం కాదు. శాశ్వతమైనది మరణానంతరం జీవితం అని, ఎప్పుడూ? ఎక్కడా? ఎలా? మరణించి ఈ లోకాన్ని వీడ వలసి ఉంటుందో తెలియదు కనుక అనుక్షణం మంచిని చేస్తూ, సాటి మనుష్యులతో మంచితనంతో వ్యవహరిస్తూ జీవించాలని కోరారు. సమాజం పట్ల బాధ్యత సాటి మనుషుల పట్ల మానవతా విలువలు కలిగి జీవిస్తే మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుంది అని తెలిపారు. ఆత్మ సంతృప్తి మానవ సేవలో ఉంది. మానవ సేవయే మాదవ సేవ అని గుర్తించాలి. మానవులందరికీ సృష్టి కర్త ఒక్కడే కనుక కులమతాలకు అతీతంగా అందరితో మంచితనంతో వ్యవహరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షారుఖ్ యజ్దాని, మసీదు మౌలానా, యూసుఫ్ ఖాన్, జబ్బార్ సాబ్, ఆబీద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ కళాశాల భవనాలకు మోక్షమెప్పుడు?

- వామపక్ష విద్యార్ధి సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో



**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 1:** మండలంలోని తెల్దారుపల్లి స్టేజి వద్ద గల వైటీసీ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ అన్నారు. జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలకు భవనాలు నిర్మించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం-హైదరాబాద్ హైవేపై రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో నిర్వహిస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ...గత రెండు సంవత్సరాల క్రితం జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేశారని, అప్పట్నుంచి వైటీసీ బిల్డింగ్ లోనే విద్యాబోధన కొనసాగుతుందని, ఇప్పటివరకు కనీసం కళాశాలకు బిల్డింగ్ కేటాయించలేదని విమర్శించారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంజనీరింగ్ అంటే టెక్నికల్ కు సంబంధించిన విద్య కావడంతో అసౌకర్యాల మధ్యన విద్యను అభ్యసిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు స్పందించి ఇంజనీరింగ్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ, జార్జిరెడ్డి, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు మంద సురేష్, పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి మస్తాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు లోకేష్, ఉమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, మనోజ్, పీడీఎస్ యూ గర్ల్స్ కన్వీనర్ శ్యామల, రాము, జంపన్న, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గార్ల రైల్వేస్టేషన్ ఆధునీకరణపై దృష్టి సారించండి

- రైల్వే డిఆర్ఎంకు ప్రయాణికుల కమిటీ విజ్ఞప్తి




**గార్ల, నవభూమి, ఆగస్టు 1:** ఏడాదికి లక్షలాది రూపాయలను దక్షిణ మధ్య రైల్వే శాఖకు ఆదాయాన్ని అందిస్తున్న గార్ల రైల్వే స్టేషన్ ఆధునీకరణ తో పాటు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా పలు ఎక్స్ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ రీవిజనల్ మేనేజర్ కె.గోపాలకృష్ణన్ కు ప్రయాణికుల కమిటీ విజ్ఞప్తి చేసింది. విజయవాడ నుంచి ఖాజిపేట వరకు ఉన్న రైల్వే స్టేషన్లు, మూడవ లైను పరిశీలించుకుంటు వెళుతున్న డి ఆర్ ఎం కు గార్ల మండల ప్రయాణికుల కమిటీ పలు సమస్యలపై అందించిన వినతి పత్రం ప్రతులను శుక్రవారం స్థానిక విలేఖరులకు అందించారు. గార్ల రైల్వేస్టేషన్ లో షేడ్ నిర్మాణం తో పాటు ఉన్న రెండు ఫ్లాట్ ఫారాలను పొడిగింపు, మలమూత్ర శాలలు, డిస్ప్లే ఏర్పాటు చేయాలని, రాం పురం సమీపంలో అండర్ బ్రిడ్జి, గార్ల లో శాతవాహన ఎక్స్ప్రెస్ రైలు, విజయవాడ వైపు వెళ్లే ప్యాసింజర్ రైలు నిలుపుదల, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ సి సభ్యులు ఖాదర్ బాబా, లచ్చి రాం నాయక్, మండల ప్రయాణికుల కమిటీ సభ్యులు, పురప్రముఖులు కె. ఈశ్వర లింగం, గుండా వెంకట్ రెడ్డి, గోదా ప్రణయ్ జైన్, మనోజ్ ఆగ్రవాల్, హోతీరాం, రాజశేఖర్, వీరస్వామి, అన్నం శ్రీనివాస్, జాన్ ఖాన్, నరసింహారావు, బబ్లు, నాగరాజు, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు

## మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం: ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన టీజీ డబ్ల్యూ ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో షీ టీమ్స్,ఏ హెచ్ టి యు కార్యాలయాలను ఎస్పీ సందర్శించారు. మహిళలపై లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్, ఇతర ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 ఫిర్యాదారుల వివరాలు గొప్యంగా ఉంచుతామని. ముందుగా కౌన్సిలింగ్ ఇస్తామని పరిస్థితిని బట్టి కేసు నమోదు చేస్తామన్నారు. నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని రద్దీగా ఉండే ప్రదేశాల్లో షీ టీం సభ్యులు సంచరిస్తూ ఆకతాయిలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు. మానవ అక్రమ రవాణా, అవయవాలను విక్రయించడం, వెట్టిచాకిరీ, వ్యభిచారంలోకి లాగడం, బాల్య వివాహాలు వంటి వాటిని అరికట్టాలన్నారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము, ఏఎస్సై నాగయ్య, సభ్యులు, మల్లికాంబ, రాంబాబులు పాల్గొన్నారు

## సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులుగా భూపేష్, ఖయ్యూమ్



**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పట్టణ మహాసభలో అఖిల భారత యువజన సంఘం (ఏఐవైఎఫ్) జిల్లా నాయకులు బరిగెల భూపేష్, ఎస్ కె.ఖయ్యూమ్ ని సీపీఐ కి ప్రమోట్ చేస్తూ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చినటువంటి బాధ్యాతను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ బాధ్యతను తమకు ఇచ్చినటువంటి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా కు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవీ విరమణ పొందిన పర్సనల్, మేనేజర్ మూర్తికి ఘన సన్మానం

**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** సింగరేణి పర్సనల్ విభాగంలో 36 ఏళ్ల పని చేసి ప్రస్తుతం పిఎం వింగ్ పర్సనల్ మేనేజర్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సి.వి.వి.ఎస్.మూర్తి ని జనరల్ మేనేజర్లు కవితా నాయుడు, బెనెడిట్ నికోలస్, జి.వి.కిరణ్ కుమార్ తదితరులు సింగరేణి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మూర్తి అంకితభావం, క్రమశిక్షణతో పని చేశారని ఆయన సేవలను కొనియాడారు.




# ఇల్లెందు ఏరియా హాస్పిటల్‌లో అందుబాటులోకి వచ్చిన రెండో ఆపరేషన్ థియేటర్

■ ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభం







**ఇల్లెందు ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** ఏజెన్సీ మారుమూల ప్రాంతమైన ఇల్లందు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రెండవ ఆపరేషన్ థియేటర్ ను అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య ఆపరేషన్ థియేటర్ను ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న ఏరియా హాస్పిటల్ లలో వైద్యశాలకు వచ్చిన రోగుల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, ప్రధానంగా ఇల్లందు ప్రాంతంలో గతంలో 100 దాటి ఉందని ఓపి నేడు సుమారు రోజుకి 600 నుండి 700 మంది రోగులు వైద్య సేవలు అందుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో కూడా స్పెషలైజేషన్ వైద్యం అందుబాటులోకి రావడం ఆనందదాయకమని అన్నారు. వైద్యశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వార్డులలో పర్యవేక్షించారు. ప్రసూతి వార్డులో పసిపాపలను ఎత్తుకొని లాలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు సూపర్డెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ ఎం ఓ లు డాక్టర్ రామ్ నివాస్, డాక్టర్ శేఖర్, డాక్టర్ బావ్ సింగ్, డాక్టర్ రవి తేజస్విని, డాక్టర్ సాయి చరిష్మా, డాక్టర్ నవీనా, డాక్టర్ సింధు, డాక్టర్ అజర్ బాబా, డాక్టర్ ప్రియాంక, హెడ్ సిస్టర్ ఓటి ఇన్చార్జి, సిస్టర్లు, ఫర్జానా, భారతి, భవాని, ఆర్మీల, ఫార్మసిస్ట్ రజిని, ల్యాబ్ రాజేష్, శానిటేషన్ సూపర్వైజర్ జగదీష్ పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

■ యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి

■ సరైన ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం ఐడీఓసీలో వ్యవసాయ, సహకార శాఖ, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో యూరియా నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, పంటల సాగుకు అవసరమైనంత సరఫరా చేయడానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగినట్టు కనిపిస్తోందని, దీని వల్ల అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. యూరియాను పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాల కోసం మళ్లించరాదని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏ ఒక్కరు కూడా దుర్వినియోగానికి పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. యూరియా పంపిణీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి సప్లై ఆధార్ నెంబర్ ఆధారంగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేసిన అధికారులపై తగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైనంత మేరకు మాత్రమే యూరియా ఇవ్వాలని, నిల్వలు నిరంతరం తనిఖీ చేస్తూ సంబంధిత నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతులు యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నానో యూరియా వినియోగం వల్ల ఖర్చు తగ్గుతుందని, నేల ఫలవంతత పెరుగుతుందని, పర్యావరణానికి హానికరం కలగదని చెప్పారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతు వేదికలు, ఫీల్డ్ డెమోల్లో నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని,నానో యూరియా వినియోగాన్ని పెంపొందించాలన్నారు. ఈ సీజన్‌లో 1000 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ పంట ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం లభిస్తుందన్నారు. మునగ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు. అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలు రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని, ఇవి పంటల ఉత్పాదకత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. అజోల్ల వల్ల పశుగ్రాస సమస్యకు పరిష్కారం దొరకడమే కాకుండా,మట్టిలో మైక్రోబయాలజికల్ జీవ క్రియలు మెరుగవుతాయని వివరించారు. బయోచార్ వాడకం వల్ల నేలలో తేమ నిల్వ పెరిగి,దిగుబడి పెరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఎస్ఓ అవధాని శ్రీనివాసరావు, డిపిడి ఆత్మ బి.సరిత,మార్క్ఫెడ్ డిఎం సునీత,సొసైటీ సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏ డి ఏ లు, ఏవోలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ పద్ధతులు పాటించాలి



**గార్ల, నవభూమి, ఆగస్టు 1:** మితిమీరిన రసాయనాలకు బదులుగా సేంద్రియ పద్ధతులు అవలంభించడం వల్ల పర్యాయవరణ సమతుల్యతకు విఘాతం కలగకుండా ఉంటుందని గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు రైతులకు సూచించారు. మండల పరిధిలోని శేరిపురం గ్రామంలో శుక్రవారం పత్తి పంట క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతులు పత్తి లో అంతర్ కృషి చేపట్టి కలుపు నివారణ చేసుకొని ఎరువులను వేసుకోవాలని సూచించారు. చీడపీడల నివారణకు వ్యవసాయ శాఖాధికారులు సూచించే క్రిమిసంహారక మందులను, రైతులు విధిగా వ్యవసాయ శాఖాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తాసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లెందు ఆర్యవైశ్య మహాసభ నాయకులు



**ఇల్లెందు ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** కారేపల్లి మండలం తాసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతుల రమేష్ ని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి, పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, మొగరంపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బస్తా యూరియాకు అజోల్లా సమానం

**టేకులపల్లి ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి :** ఒక బస్తా యూరియాకు అజోల్ల సమానమని, అజోల్ల వలన ఒక బస్తా యూరియా వాడకాన్ని తగ్గించుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం టేకులపల్లి మండలం ఏబి కాలనీకి చెందిన భానోత్ సుధాకర్ వరి పొలంలో జిల్లా వ్యవసాయ శాఖ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ బి సరితతో కలసి అజోల్లాను వదిలారు. అనంతరం టేకులపల్లి, కోయగూడెం, కొత్త తండా గ్రామాల్లో ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు భాగ్యశ్రీ, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు



# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

■ జిల్లా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ



**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు 2025 గోడపత్రికలను ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ శుక్రవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని, ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని, దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ట్రేని కలెక్టర్ సౌరభ్ శర్మ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ని ఆవిష్కరించి వారం రోజుల షెడ్యూల్ను విడుదల చేశారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏ రోజు ఏం చేయనున్నారు. దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 1న ప్రతి అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తారు, రెండవ తేదీన ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు, నాలుగో తేదీన అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తారు. ఐదో తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు, 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. ఏడోవ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, సెర్ప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, సూపర్వైజర్ రమా దేవి పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి. రాము,బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ■ సంక్షేమ బోర్డులో ఉన్న కానుకలను పెంచి ఇవ్వాలి
- ■ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు
- ■ బిల్డింగ్ వర్కర్స్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సూరం పుల్లారావు ఓరుగంటి శ్రీను





**ములకలపల్లి ఆగస్టు 1 నవభూమి:** సంక్షేమ బోర్డులో ఉన్న కానులను కార్మికులకు పెంచి ఇవ్వాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌవిటి గూడెం క్రాస్ రోడ్డు ఆవరణలో జరిగిన తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి సంక్షేమ బోర్డు బెనిఫిట్స్ ను ఎత్తి వేసే కుట్ర జరుగుతోందని ఇటువంటి కుట్రలు తగదని హెచ్చరించారు. బిల్డింగ్ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రము లో క్యాంపు నిర్వహించి బిల్డింగ్ వర్కర్స్ కి లేబర్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.శమరణ బీమా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.శకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల విధానాలను ఖండించాలని ప్రభుత్వల విధానాలు వెనక్కి తీసుకునేలా కార్మికులనూ ఐక్యంగా కార్మికులు ఉద్యామించాలని అన్నారు.శఅనంతరం నూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శసంఘం మండల అధ్యక్షులు గా సూరం పుల్లారావు, మండల ప్రధాన కార్యదర్శి గా ఓరుగంటి శ్రీను లు తిరిగి ఎన్నికయ్యారు.శగౌరవ అధ్యక్షులు గా ఎస్కే మస్తాన్, కోశాధికారి గా మోట వెంకటేశ్వర్లు, సహయ కోశాధికారి గా హలవత్ శివ, ఉపాధ్యక్షులు గా నిమ్మల మధు, సంగు శ్రీను,శసహాయ కార్యదర్శిగా కొడిమే వీరభద్రం, పోక్కిలి దానియేలు, మడివి మల్లేష్ లు ఎన్నికయ్యారు. వీరితో పాటు 14మందిని నూతన మండల కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యాక్ష కార్యదర్శులు సూరం పుల్లారావు, ఓరుగంటి శ్రీను, సంగు శ్రీను, బద్రు, మల్లేష్, సూరం రాములు, ఏసుపాక లక్ష్మీ నారాయణ, కీసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలకై పోరాడుదాం

**టేకులపల్లి ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి :** తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) టేకులపల్లి ఏరియా జనరల్ బాడీ సమావేశం టేకులపల్లిలో శుక్రవారం ధరవత్ బావుసింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనురాధ, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) జిల్లా కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు, ఐ ఎఫ్ టి యు టేకులపల్లి ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల సాధన కోసం పోరాటం నిర్వహించాలని వారు కోరారు. కార్మికుల నుండి సెస్ పేరుతో వస్తువులు చేస్తున్న కోట్లాది రూపాయలను ప్రభుత్వాలు కొల్లగొడుతున్నాయని, కార్మికుల శ్రేయస్సు కోసం ఉపయోగించడం లేదని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బోర్డులో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేసి సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు అందమైన భవనాలు కడుతున్న కార్మికులకు మాత్రం ఇల్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారికి మొదటి ప్రధాన్యతలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రమాద బీమా కేసులు అపరిష్కృతంగా మిగిలి ఉన్నాయని, పిల్లల పెళ్లిళ్లు, డెలివరీ కేసులకు రావలసిన బెనిఫిట్స్ అందించడంలో వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు చేయించుకుని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని అన్నారు. 55 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .

ఈ కార్యక్రమంలో బండారి మధు, పెనక సత్యనారాయణ, ఈసం కార్తీక్, మెండు వినోద్, ఆత్మకూరి శ్రీను, బండారి శ్రీను, కానుగుల వెంకన్న, జక్కుల వెంకన్న, బావుసింగ్, లక్ష్మణ్, నరసింహారావు, తాళ్లపల్లి శోభన్, ఈసం సత్యం పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ క్రికెట్ ట్రోఫీ పోటీల పోస్టర్స్ ఆవిష్కరణ





**తల్లాడ, నవభూమి, ఆగష్టు 1:** ఆగస్టు 5 నుండి కల్లూరు గవర్నమెంట్ కళాశాల ప్రాంగణంలో జరగబోయే అండర్ 16 స్కూల్ లెవెల్ రాజీవ్ గాంధీ క్రికెట్ ట్రోఫీ పోటీల పోస్టర్స్ ను ఆవిష్కరించిన తల్లాడ ఎస్సై ఎన్ .వెంకటకృష్ణ, బి వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ చెన్నారావు, జే ఏ ఓ డి. వెంకట్ కానిస్టేబుల్ జి. మురళీకృష్ణ టోర్నమెంట్ ఆర్గనైజర్ కె. నాగేశ్వరరావు, ఇమ్రాన్, శ్రీనివాసరావు మరియు యూనివర్సల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీం ఎంట్రీ చివరి తేదీ02/08/2025 ఒకే పాఠశాలకు చెందిన విద్యార్థులు మాత్రమే ఈ పోటీలో పాల్గొనాలని అలాగే వైట్ డ్రెస్ లేక స్కూల్ యూనిఫామ్ తో ఆట ఆడవచ్చని ఎవరి క్రికెట్ కిట్టు వారే తెచ్చుకోవాలని. ఆధార్ కార్డు మరియు బోనఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు కూడా లేదని నిర్వాహకులు తెలియజేశారు. వారి యొక్క కాంటాక్ట్ నెంబర్ 9000696047 ఇమ్రాన్, శ్రీనివాసులు తెలిపారు.

## ఖిల్లా రోప్‌వేతో పర్యాటక అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పట్టాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమిబ్యూరో, ఆగస్ట్ 01:** ఖమ్మం ఖిల్లా కు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బల్లెపల్లి వద్ద మంచి విలువైన భూమి పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.







# మొక్కలు మానవ మనుగడకు ప్రాణధారం

### ■ జమాయితే ఇస్లామి హింద్ మహిళా అధ్యక్షురాలు షహనాజ్





**కొత్తగూడెం ఆగస్టు1 నవభూమి ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణలో జమాతే ఇస్లామి హింద్ ప్రోత్సాహంతో మొక్కలు నాటే కార్యక్రమం చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 50 మంది చిన్నారులు 100 మొక్కలను నాటారు. గురువారం ఈ కార్యక్రమం జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు షెహనాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు ప్రాణాధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అవి మన భావితరాలకు సంరక్షిస్తాయని అన్నారు. పిల్లలకు చిన్నవయసు నుంచే మొక్కల నాటి పెంచే అలవాటును పెంచాలని సూచించారు. సింగరేణి సేవాసమితి సెక్రటరీ మునీల మాట్లాడుతూ సిఐఓ చిన్నారులు మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం, వీరిని ఆదర్శంగా తీసుకొని మొక్కలని నాటి సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షబానా, రజియా, మల్లికా, షాహెదా, మహిబు, సత్యావతి, రాముడమ్మా,లక్ష్మి, సీత, రమ, సబిహా తదితరులు పాల్గొన్నారు.

### రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే

# లేఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### ■ లే-ఔట్‌లో 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల డిజైన్ మ్యాప్ ఫైనల్ చేయాలి

### ■ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం నవభూమి బ్యూరో,ఆగస్టు 01:** ఖమ్మం మున్నేరు అభివృద్ధి పనులతో పాటు అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పురోగతి అభివృద్ధి పనులు, భూ సేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే లే -ఔట్ పనులపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సవసరమైన భూ సేకరణలో భూ నిర్వాసితులకు స్థలాలు ఇవ్వనున్న లే ఔట్ పనుల పురోగతిని, ప్రధాన రహదారి, 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణ నమునా తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇఇ. రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌పై బీజేపీ మోర్చా ధర్నా

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 1:** అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఆరోపిస్తూ, రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 2న ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నారు. ధర్నా విజయవంతం చేయడానికి కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఓబీసీ మోర్చా ముఖ్య నాయకులతో నియోజకవర్గ ఇంచార్జి మాధవరం కాంతారావు సమావేశం నిర్వహించారు. బీసీ రిజర్వేషన్‌ను 42 శాతం ఇస్తామని చెప్పి 32 శాతం మాత్రమే అమలు చేసే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ముస్లింలను ఓబీసీ కోటాలో చేర్చి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కుట్ర చేస్తోందని విమర్శించారు.

# మణుగూరు అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్‌శర్మ పర్యటన



**మణుగూరు ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** మణుగూరు లో శుక్రవారం సౌరభ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ (శిక్షణలో) మణుగూరు మండలంలో ఫీల్డ్ సందర్శన నిర్వహించారు. ఈ సందర్శన లక్ష్యం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్లాంటేషన్‌లు, మంచి పాలన, మరియు స్థానిక సమాజంతో సంభాషణను సమీక్షించడం. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం, 2018 కింద మండల పరిషత్ విధులకు అనుగుణంగా ఈ సందర్శన జరిగింది. ముత్యాలమ్మ నగర్‌లో అవెన్యూ ప్లాంటేషన్ సైట్‌ను సందర్శించి, అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడారు, వారి పని పరిస్థితులు, సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. కట్టు మల్లారంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, నర్సరీని సందర్శించి, గుడ్ గవర్నెన్స్ అంశాలైన రికార్డులు, ఈ–గవర్నెన్స్, పారదర్శకతను సమీక్షించారు. తిర్లాపురంలో మునగ ప్లాంటేషన్, పౌల్ట్రీ ఫామ్, అంగన్‌వాడీ టాయిలెట్ సౌకర్యాలను పరిశీలించి, పరిశుభ్రత, నిర్వహణ వివరాలను అడిగారు. రామనుజవరంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్‌లో విద్యార్థులతో ముచ్చటించారు. మునగ సాంప్లింగ్ ప్లాంటేషన్, పశువుల షెడ్‌ను సందర్శించి, విద్య, పశు సంవర్ధకం, ప్లాంటేషన్ పురోగతిని తెలుసుకున్నారు. సాంబాయి గూడెం లో వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, అంగన్‌వాడీ సెంటర్, హెల్త్ సబ్–సెంటర్, కమ్యూనిటీ సోక్ పిట్‌ను సందర్శించి, నీటి సంరక్షణ, ఆరోగ్యం, పరిశుభ్రతను సమీక్షించారు. మునగ సాంప్లింగ్‌ల నాటడంలో స్వయంగా పాల్గొన్నారు.



సౌరభ్ శర్మ మండల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు, స్వయం సహాయక బృందాల సభ్యులు, స్కూల్, అంగన్‌వాడీ సిబ్బందితో చర్చించారు. రికార్డులు, రిజిస్టర్లు, ఫోటో డాక్యుమెంటేషన్‌ను సమీక్షించి, పథకాల పురోగతి, సైట్‌ల స్థితిని పరిశీలించారు. మంచి పాలన, పారదర్శకత, సమాజ పాల్గొనడంపై దృష్టి సారించారు. మండల పరిషత్ అధికారి ఎంపీడీవో సమన్వయంతో, లైన్ డిపార్ట్‌మెంట్‌ల సహకారంతో ఈ సందర్శన విజయవంతమైంది. ఈ సందర్శన మణుగూరు మండలంలో అభివృద్ధి, పరిశుభ్రత, సమాజ సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేసింది. స్థానిక సమాజం అని ఈ సందర్శనను స్వాగతించి, అభివృద్ధికి దోహద పడతాయి ఆయన అభిప్రాయపడ్డారు

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫ్రైడే డ్రైడేను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టి డెంగ్యూని నివారిద్దాం
- పాత వస్తువులు, కూలర్స్, పూలకుండీలలో నీరు నిల్వ ఉంచరాదు
- ఖమ్మం నగరం 3వ డివిజన్‌లోని రెయిన్‌బో నగర్‌లో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మంనగరం, నవభూమి, ఆగస్టు01:** ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చునని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం నగరం 3వ డివిజన్ బల్లేపల్లి రెయిన్‌బో నగర్ నందు ప్రజలకు దోమల వల్ల సంక్రమించే సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మున్సిపల్, వైద్యశాఖ అధికారులతో కలిసి డివిజన్ లో ఇళ్ళు, ఇళ్ళు తిరుగుతూ ఇంటిలోని పరిసరాలు, డ్రైయిన్, సైడ్ కాలువలు కలెక్టర్ పరిశీలించారు. డివిజన్ లలో మురుగు నీరు నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్, స్ప్రేర్ మందులను చల్లాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో నీరు నిల్వ ఉన్న చోట గుడ్లు పెడుతాయని అన్నారు. డెంగ్యూ దోమలు పగటి పూట కుడతాయి కాబట్టి జాగ్రతలు పాటించి సురక్షితంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, కూలర్లు, కుండలు, పాత టైర్లు, సీసాలు, నిరుపయోగమైన గాబులు, వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, కొబ్బరినూనె చల్లి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, అవసరమైన చోట సైడ్ కాల్వలు నిర్మించాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అనిల్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ బాబు, అధికారులు, వైద్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.









# ఆనందరావు సేవలు గణనీయం

## పెనుబల్లి సీఐ ముత్తిలింగం



**ఏన్కూర్, నవభూమి ఆగస్టు 01–** పోలీస్ శాఖలో ఆనందరావు చేసిన సేవలు ఘనసీయమని సీఐ ముత్యలింగం ఎస్సై రఫీ అన్నారు . స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన ఆనందరావును శుక్రవారం శాలువతో సత్కరించి బహుమతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో నియమ,నిబద్ధతతో ఎన్నో సేవలు చేశారని కొనియాడారు . పదవిలో ఒడి దుడుకులు తట్టుకొని శ్రమించి పనిచేసి ఎంతో కష్టపడ్డారని అన్నారు. ఉద్యోగరీత్యా పదవీ విరమణలు ఎవరికైనా సహజమేనన్నారు. పదవి విరమణ అనంతరం తన కుటుంబంతో కలిసి సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. అనంతరం ఏన్కూరు పోలీస్ స్టేషన్ నుండి ఇతర పోలీస్ స్టేషన్లకు బదిలీపై వెళ్లిన రమేష్, సీతారామరాజు, సైదా, భరత్,వెంకట్ లను సీఐ ముత్తిలింగం, ఎస్ఐ రఫీ సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండయ్య, శ్రీహరి,పోలీస్ సిబ్బంది రాజా, రవి, శంకర్, వినయ్, దేవేందర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడికి ఘనంగా పంచా అమృతాభిషేకం



**పాల్వంచ టౌన్ ఆగస్టు1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం–జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి )లో శుక్రవారం దేవస్థాన కార్యనిర్వాణాధికారి ఎన్. రజినీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచా అమృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళ తాళాలకు దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద నుండి అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం, పంచ హారతులు, నీరాజనం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ శివాలయం లోని శ్రీ సరస్వతి, అన్నపూర్ణాదేవి అమ్మవార్లకు పంచా అమృతములతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, దేవస్థాన ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఈనెల 4న ఆలయం లో టెండర్– కం– బహిరంగ వేలం శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి)లో ఈనెల 4 బుధవారం రోజున ఉదయం 11:00 నుండి ఆలయంలో టెండర్– కం– బహిరంగ వేలం వెయ్యనున్నట్లు దేవస్థాన కార్యనిర్మాణాధికారి ఎన్. రజినీకుమారి తెలిపారు.

# రెచ్చిపోతున్న గంజాయి గ్యాంగ్

## మత్తులో యువకుల హల్‌చల్, దాడులకు పాల్పడుతున్న వైనం

**మేడిపల్లి, నవభూమి, ఆగస్టు 1 –** మేడిపల్లి పోలిస్ స్టేషన్ పరిధి బోడుప్పల్లో గంజాయి మత్తులో రెచ్చిపోయిన యువకులు అనామకులపై అకారణంగా దాడులకు పాల్పడుతున్న వైనం. వివరాల్లోకి వెళితే శుక్రవారం సాయంత్రం సమయంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ సమీపంలో కొందరు యువకులు సిగరేట్ తాగుతుండగా ఇక్కడ తాగోద్దని వారించిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు అప్పటికే గంజాయి మత్తులో తూగుతున్న యువకులు ఆవేశంతో ఊగిపోతూ అసభ్య పదజాలంతో మీడియా ప్రతినిధులపై విరుచుకుపడ్డారు. మీరేం ఏం చేయలేరు మేం లోకల్ మీరే ఎక్కడి నుండో వచ్చారు అంటూ దాడికి యత్నించగా విలేకరులు తిరగబడడంతో సదరు యువకులు ద్విచక్ర వాహనాలు వదిలి పలాయనం చిత్తగించారు.

# నాణ్యమైన విత్తనం రైతు హక్కు



**ఎర్రుపాలెం, నవభూమి ,ఆగస్టు1:** ఆకలిగా ఉన్నవారికి అన్నమేదేవుడు ఆ ఆహారాన్ని పండించేదిరైతు నాణ్యమైన విత్తనం రైతు హక్కు అని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ భూమి సునీల్ అన్నారు.గురువారం ఎర్రు పాలెంలోని రైతు వేదికలో పంటసాగు, నాణ్యమైన విత్తన ఎన్నికపై అవగాహన కల్పించారు.174 చట్టాలు భూభారతలో ఉన్నాయని రైతులు ఈ చట్టాలను తెలుసుకొని వాటిని ఉపయోగించుకోవా లన్నారు.భూభారతి సమస్యలపై రైతులు చేసుకున్న దరఖాస్తులు పరిష్కారం అవుతాయని తెలిపారు.గతంలో ధరణి లో సమస్యలను పరిష్కరించే హక్కు కలెక్టర్కు మాత్రం ఉండేదని భూభారతిలో సిసిఎల్ఏ,ఆర్డీవో,కలెక్టర్ పరిధిలో కూడా పరిష్కారం అవుతాయనితెలిపారు.రైతు లు విత్తనాలు కొన్న వెంటనే రసీదులు తీసుకొని జాగ్రత్త చేయాలన్నారు.తాను సాగు న్యాయ యాత్ర 2400 కిలోమీటర్లు చేసే విధంగా రైతులను చైతన్యపరిచే విధంగా యాత్ర చేపట్టినట్లు తెలిపారు. రైతులకు న్యాయం జరిగే విధంగా తాను సాగు న్యాయయాత్ర లీప్స్ సంస్థ ఆధ్వ ర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తు న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద,ఆర్ఐ రవికుమార్, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ భూమి సునీల్, ఓఎస్డి హరి వెంకట ప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి,జీవన్,అభిలాష్,మల్లేష్, రవి,ప్రవీణ్, మురళి,రేకుల రామకృష్ణ, మధిర మార్కెట్ చైర్మన్ బండారు నర సింహారావు,తలపురెడ్డి నాగిరెడ్డి,చావా రామకృష్ణ,పంబి సాంబశివరావు,శీలం శ్రీనివాస్ రెడ్డి,వేజెండ్ల సాయి,విజయ భాస్కర్ రెడ్డి,ఇస్మాయిల్,కడియం శ్రీని వాసరావు,రాజీవ్ గాంధీ,రాజేష్, పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ సర్వీస్‌ని గ్రాట్యూటీగా లెక్కించి ఇచ్చిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపిన ఐఎన్‌టియుసి, మిత్రపక్షాలు



**బూర్గంపాడు ఆగస్టు 01 నవభూమి:** బూర్గంపాడు మండలం ఐ టీ సి పేపర్ బోర్డ్ కర్మాగారంలో గతంలో కొంత కాలం బదిలీ కార్మికులుగా పనిచేసి పర్మినెంట్ కార్మికుడైన తరువాత రిటైర్ అయిన కార్మికులకు గ్రాడ్యూటీ లెక్కించేటప్పుడు ఎంప్లాయి సర్వీసు మాత్రమే కాకుండా బదిలీ సర్వీస్ కూడా లెక్కించి ఇచ్చిన యాజమాన్యం. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల పోరాట ఫలితం మే నేడు రిటైర్ అయిన బదిలీ కార్మికునికి బదిలీ సర్వీస్ ని కూడా పరిగణించి గ్రాడ్యూటీ లెక్కించి ఇవ్వటం జరిగిందని, ఈ గ్రాట్యుటీ లెక్కింపు నేడు ఒక్కరిద్దరితోనే కాకుండా 2005 నుండి నేటి వరకు బదిలీగా జాయిన్ అయి ఎంప్లాయ్ గా మారిన భవిష్యత్తులో మారబోతున్న వందల మంది కార్మికులకు లక్షల రూపాయల లాభం చేకూరుస్తుంది. జూన్ లో రిటైర్ అయిన కార్మికునికి కేవలం ఎంప్లాయ్ సర్వీస్ మాత్రమే లెక్కించి చెక్కు రెడీ చేసినటువంటి యాజమాన్యంతో వాదించి ఆరోజు అది ఇవ్వకుండా అడ్డుకున్నామని ఇది కార్మికుల విజయంగా భావిస్తున్నామన్నారు ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ఎల్లప్పుడూ కార్మిక పక్షాన నిలుస్తూ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతాయని మరోసారి రుజువైందన్నారు అదేవిధంగా పెండింగ్ సమస్యలపై జరగబోవు 14వ వేతన ఒప్పందం ఒక మంచి వేతనం ఒప్పందం జరిగే విధంగా పోరాడుతామన్నారు. బదిలీ సర్వీస్ ని కూడా గ్రాడ్యూటీ గా లెక్కించి ఇచ్చిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నామన్నారు

# ఘనంగా హరికిషన్ సింగ్ సూర్జిత్ వర్ధంతి

## ■ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాల్గొన్న ఎంబీ నర్సారెడ్డి



**భద్రాచలం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** మార్క్సిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో ముఖ్య నాయకుల్లో ఒకరైన కామ్రేడ్ హరికిషన్ సింగ్ 17వ వర్ధంతి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. కామ్రేడ్ హరికృష్ణ సింగ్ సుర్జిత్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మార్క్సిస్టు పార్టీ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కామ్రేడ్ సుర్జిత్ కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశంలో మతతత్వ పార్టీలకు వ్యతిరేకంగా లౌకిక ప్రజాతంత్ర ఐక్య సంఘటన నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించాలని అన్నారు. 2004లో సిపిఎం పార్టీ మద్దతుతో ఆనాడు కాంగ్రెస్ యూపీఏ మొదటి ప్రభుత్వం ఏర్పడిందని ఆ ప్రభుత్వం ఏర్పాటులో కామ్రేడ్ సుర్జిత్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కామ్రేడ్ సుర్జిత్ అఖిల భారత స్థాయిలో ఏఐకేఎస్ ఉద్యమాన్ని నిర్మించారని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటాలను బలోపేతం చేశారని పేర్కొన్నారు. నేడు దేశంలో నెలకొన్న మతోన్మాద పోకడలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఐక్యం చేసి ఉద్యమించడం ద్వారా కామ్రేడ్ సుర్జిత్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, యలమంచి వంశీకృష్ణ,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, కోరాడ శ్రీనివాస్, సంద్ర భూపేంద్ర, ఎస్ అజయ్ కుమార్, శాఖ కార్యదర్శి జి నాగలక్ష్మి, నాయకులు మురళీకృష్ణ, డేగల మాధవరావు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు

**మణుగూరు ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా, ఆగష్టు నెల 20వ తారీఖున జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియంలో జరిగే సభ వేదిక కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియం సభ వేదిక ప్రాంతంను పరిశీలన చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాం చందర్ , ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు కు కావలసిన వసతులు. సౌకర్యాల గురించి పరిశీలించినారు, సభ ఎర్పాటు కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బి.శ్రీ నివాస చారి, డి.జీఎం.పర్సనల్ సలగల రమేష్ ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డి జీఎం. సివిల్ జి.శివ ప్రసాద్, ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ అధికారి జే.శ్రీనివాస్ శోభన్ ఎస్ ఈ సురేష్ మరియు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









# భద్రాచలం ఏరియా ఆసుపత్రి వద్ద రోడ్డు వెడల్పు చేయాలి

## ■ టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన





**భద్రాచలం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి–** భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిధిలో సిసి రోడ్డుపై ఏర్పడుతున్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రహదారి ఇరుకుగా ఉండటంతో ఎమర్జెన్సీ సేవలు ప్రభావితమవుతున్నాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే, వెంటనే ఆ సిసి రోడ్డును విస్తరించి, వెడల్పు చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారాం,పల్లింటి దేశప్ప, అభినేని శ్రీనివాసరావు ఇంకాకొడాలి చంటి, రేపాక రాంబాబు, కొండవీటి అశోక్, కానమిల్లి రాఘవ, గున్నం రమేష్ బాబు, భాష్యం రమణ, నూతలపాటి దాసయ్య రాజమండ్రి అచ్యుత కొండవీటి చిరంజీవి కొండవీటి రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు సిఐగా శ్రీలక్ష్మి బాధ్యతల స్వీకరణ





**జూలూరుపాడు, ఆగస్ట్ 01 (నవభూమి ప్రతినిధి)-** జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా శ్రీ లక్ష్మి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం ఖమ్మం కమిషనరేట్ లో సేవలందిస్తున్నారు. గతంలో పనిచేసిన ఇంద్రసేనా రెడ్డి గారు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక ఎస్సై బాదావత్ రవి పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారి (డి ఎస్ పి) షేక్ అబ్దుల్ రెహమాన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు

## కామేపల్లి రైతు వేదికలో సాగు న్యాయ యాత్ర సదస్సు: కామేపల్లి ఏవో తారా దేవి



**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 1 :** భూ భారతి చట్టం రూపకర్త ఎం.సునీల్ కుమార్,తెలంగా ణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు కామే పల్లి రైతు వేదికలో నిర్వహిస్తు న్న సాగు న్యాయ యాత్ర సద స్సు లో రైతులు విరివిగా పాల్గొని విజయవంతం చేయా లని మండల వ్యవసాయ అధి కారి బి.తారా దేవి శు క్రవారం కోరారు.రైతు హక్కుల కోసం చట్టాలను రైతులకు చుట్టంగా చేయడమే లక్ష్యంగా రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, భూభారతి చట్టం రూపకర్త ఎం.సునీల్ కుమార్,రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి నేతృత్వంలో,లీప్ సంస్థ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతుల సమ స్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు తెలుపుతారని తెలిపారు. రైతులు,అధికారులు,మండల ప్రజలు పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు.తొలుత పాత లింగాల- కామేపల్లి లో క్షేత్రస్థాయిలో పంటలను వారు పరిశీలించి రైతులకు పలు సలహాలు సూచనలు కూడా చేస్తారని ఏవో తారా దేవి తెలిపారు.

## కొత్తగూడెం ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సన్మానం

**రుద్రంపూర్ ఆగస్టు 1 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబును ఓబిసి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల గ్రంథాలయంలో శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు అమడగాని జయప్రకాష్, జిల్లా జనరల్ సెక్రటరీలు రంజిత్ నాయుడు, సైదుబాబు, సుజాతనగర్ మండల అధ్యక్షుడు కసరబైన లక్ష్మణ్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు రేగళ్ల వీరబాబు, బీసీ నాయకులు బొబ్బల వెంకట్, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం

### ■ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి :** అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి మండలంలోని పెగళ్ళపాడు, రాంపురం, కొత్తతండా(పీ) తాపుర్యతండా, తడికలపూడి, గోల్యతండా, టేకులపల్లి, దాసు తండా, 9వమైల్ తండా పంచాయతీల్లో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు విడతల వారిగా వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రాంబాబు, బేతంపూడి సోసైటి చైర్మన్ లక్కినేని సురేందర్, ఆత్మ కమిటి చైర్మన్ బోడ మంగీలాల్, ఎంపీడీవో మల్లెశ్వరీ, సి ఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ ఐ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ గణేష్, పి ఆర్ ఏ ఈ నవీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, బండ్ల రజిని, మధురెడ్డి, ఇస్లావత్ రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, బుర్ర ధర్మయ్య గౌడ్, పోషాలు, బద్రు, శంకర్, శ్రీను, బొడ్డు అశోక్, చందర్ సింగ్, అజ్మీర శివ, మూడు సంజయ్, పెరుగు వెంకన్న, సుభాష్ చంద్రబోస్, కోటేశ్వరరావు, లక్ష్మయ్య, మురళి, సరోజిని, సరిలాల్, సుధాకర్, విజయ్, సక్రు, శంకర్, ఈశ్వర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## శోకసముద్రంలో బంజర గ్రామం, మిన్నంటిన రోదనలు



**ఎర్రుపాలెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి :** మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గురువారం మీనవోలు కట్టలేరు సమీపంలో చేపలవేటకు వెళ్లిమృత్యువాత పడిన సంఘటన విధితమే.ఆచూకీ తెలియకుండా గల్లంతయిన వారిని గురు వారం రాత్రి గాలించి శుక్రవారం ఉదయం కి మూడు మృతదేహాలను ఎన్డిఆర్ఎఫ్ బృందాలు వెలికితీసాయి.మూడు మృత దేహాలను సిఐ మధు,తహసిల్దార్ ఉషా శారద,ఎస్సై రమేష్ బాబు ల సమక్షంలో కుటుంబ సభ్యులకు శుక్రవారం ఉదయం అప్పగించారు.తాసిల్దార్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా పరిహారంఅందేవిధంగాకృషిచేస్తానన్నారు. మృతదేహాలనుమధిరప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను స్వగ్రామం బంజరకు తీసుకురాగా గ్రామం అంతా శోకసముద్రంలో మునిగి పోయింది. కుటుంబసభ్యుల ఆక్రందనలు,రోదనలు మిన్నంటాయి.వివిధ పార్టీల నాయకులు మృతదేహాలను సందర్శించి ఘన నివాళు లర్పించారు.ఒకే గ్రామంలో ఒకేరోజు ముగ్గురువ్యక్తులమృతి,మృతులు పేద గిరిజన కుటుంబాలకు చెందిన వారు కవడంతో గ్రామంలో ఎటు చూసినా జనసందోహంగా మారింది.మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు నాయకులు బంధువులు వందలాదిగా తరలి వచ్చారు.మృతి చెందిన బాదావత్ రాజు కుభార్య,వివాహతుడైనకుమారుడు కుమార్తె ఉన్నారు.భూక్య కోటికి భార్య ఇద్దరుకుమారులుఉన్నారు.బుక్యా సాయి కి భార్య ఉంది.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర సింహారావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,మూల్పూరి శ్రీనివాసరావు,అనుమోలు కృష్ణారావు,వేజెండ్ల సాయి,రాజీవ్ గాంధీ, దివ్వెల వీరయ్య,నూతక్కి నరసింహారావు తదితరులు మృతదేహాలకు నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## భద్రాచలం ఎమ్మెల్యేపై లంబాడీల

# అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



**అళ్ళపల్లి ఆగస్టు 1నవభూమి:** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పై లంబాడీలు సుగాలీలు బంజారాలకు చెందిన తెగల నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అళ్ళపల్లి జేఏసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని వలస లంబాడి బంజారా మరియు ఎస్టి హోదా నుంచి తొలగించాలని జేఏసీ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. భద్రాచల ఎమ్మెల్యే తెల్ల వెంకటరావును విమర్శించే అర్హత ఈ లంబాడి బంజారా సుగాలి తెగలు లేదని స్పష్టం చేయడం జరిగింది. 1976లో ఎలాంటి కమిషన్ లేకుండా దొడ్డిదారిలో చేరిన విద్య రాజకీయంగా మరియు ప్రభుత్వ కొలువులో లబ్ధి పొందుతూ ఆదివాసులను అన్యాయానికి గురి చేస్తున్నారు. అన్యాయాన్ని గుర్తించిన ఆదివాసి ముద్దుబిడ్డ ప్రజాప్రతినిధిగా ఆదివాసి తరఫున మరియు ఓదార్ సొసైటీ మెంబర్గా సుప్రీంకోర్టులో సుప్రీంకోర్టును ఆశ్రమించారు గుర్తు చేశారు. అలాగే 1976లో ఎలాంటి కమిషన్ చేయకుండా ఎస్టీ జాబితాలో చేర్చిన పద్ధతి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 342 నిబంధనలను ఉల్లంఘించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు గోగ్గల వినోద్, ఏడూల రమేష్, కొమరం పూనెం సురేష్, కొమరం రవి, కొమరం వెంకటేశ్వర్లు, పాయం సంతోష్, పాయం నవీన్, గోగ్గల కృష్ణ, పాయం సత్యనారాయణ, గొగ్గల భాస్కర్, గోగ్గల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అంగరంగ వైభవంగా వన మహోత్సవం

### కార్యక్రమాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

### వన మహోత్సవంలోపాల్గొన్న డిసిహెచ్ఎస్, స్థానిక వైద్యులు





**ఇల్లెందు ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. వన మహోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, వైద్యశాల వైద్యులు, వివిధ విభాగాల సిబ్బంది తో కలిసి వైద్యశాల ఆవరణలో ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు అనేక రకాల పండ్ల మొక్కలు నాటారు. వారితో పాటు డిసిహెచ్స్ డాక్టర్ రవి బాబు, మెడికల్ సూపర్డెంట్ హర్షవర్ధన్, ఆర్ఎంఓలు రాంనివాస్, డాక్టర్ శేఖర్, డాక్టర్ బావ సింగ్, డాక్టర్ రవి తేజస్విని, డాక్టర్ సాయి చరిష్మా, డాక్టర్ సింధు, డాక్టర్ నవీనా, డాక్టర్ అజర్ బాబా, డాక్టర్ ప్రియాంక, సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, నాయకులు మడుగుసాంబమూర్తి, తాటి భిక్షం, మూతి క్రిష్ణ, హరిహర క్షేత్రం చైర్మెన్ గందె సదానందం తదితరులు పాల్గోన్నారు.

# సాబీర్ పాషాను సన్మానించిన మైనార్టీ నాయకులు

**పాల్వంచ ఆగష్టు 1 నవభూమి ప్రతినిధి:** సీపీఐ జిల్లా కార్యదర్శి గా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ సాబీర్ పాషాను జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శుక్రవారం తన స్వగ్రహంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశ నుండి పేదల కొరకు నిరంతర పోరాటం చేసే సాబీర్ పాషా కుల మతాలకతీతంగా తన వంతుగా నిరంతరం శ్రమిస్తూ పేదల పక్షాన నిలబడుతున్నారని, దేవుని కృపతో వారు ప్రజలకు మరింత సేవలందించి ఆయూ ఆరోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో మైనారిటీ నాయకులు మాజిద్ ఖురేషీ, కలీం, గౌస్ పాషా, మజహర్, ఖలీల్ తదితరులకు పాల్గొన్నారు



# ఎర్రుపాలెంలో శాతవాహన ఎక్స్‌ప్రెస్ నిలుపుదల కోరుతూ డిఆర్ఎంకి వినతి





**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 1:** ఎర్రు పాలెం రైల్వే స్టేషన్ లో శాతవాహన ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల చేయాలని కోరుతూ రైల్వే ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి హనుమంతరావు ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు శుక్రవారం స్టేషన్ లో జరుగు తున్న అభివృద్ధి పనుల సందర్శనకు వచ్చిన డిఆర్ఎం ఆర్ గోపాలకృష్ణన్ కు వినతి పత్రం అందించారు. దశాబ్దాలుగా శాతవాహన ఎర్రుపాలెంలో నిలుపుదల చేయాలని కోరుతూస్థానికులు ఎన్నోసార్లు రైల్వే ఉన్నతాధికారులకు విన్నవించారని స్టేషన్స్ చుట్టూ ప్రక్కల ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 40 గ్రామాల ప్రజలు ఈ స్టేషన్ నుండి నిత్యంరైలు ప్రయాణాలు సాగిస్తుంటారు. అంతే కాకుండా తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం శాతవాహన రైలును ఎర్రుపాలెంలో నిలపాలని మండ ల అఖిలపక్ష నాయకులు కోరుతూ వినతి పత్రం అందించారు. అఖిలపక్షనాయకులు మండల నేపథ్యం గురించి,చుట్టుపక్కల గ్రామాల ప్రజల రైలు ప్రయాణ అవసరాల గురించి డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్ గోపాల్ కృష్ణన్ కు వివరించగా ఆయన దీనిపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి హనుమంతరావు, కొప్పు పరమేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, వేజెండ్ల సాయికుమార్,అనుమోలు వెంకట కృష్ణారావు,మల్లెల లక్ష్మణరావు కడియం శ్రీనివాసరావు,రాజీవ్ గాంధీ, ఇస్మాయిల్,జానీ భాష,బిజెపి నాయకులు మొక్కపాటి శ్రీనివాసరావు,దేవరకొండ కోటేశ్వరరావు,పువ్వాళ చంద్రమౌళి, పువ్వాళ్ళ వెంకట రావమ్మ,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దివ్వెల వీరయ్య, అఖిలపక్ష రాజకీయ నాయకులు, ఎర్రుపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

**స్వామివారి ఆలయం తరపున వినతి పత్రం**

ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించేందుకు శుక్రవారం వచ్చిన డిఆర్ఎం ఆర్ గోపాల కృష్ణన్ కు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సిబ్బంది,అర్చకులు ఎర్రుపాలెం స్టేషన్ కు వచ్చి ఎర్రుపాలెంలో శాతవాహన ఎక్స్ప్రెస్ నిలుపుదల చేయా లని ఆలయం తరపున వినతి పత్రం అందించారు. జమలాపురం వెంకటేశ్వర స్వామివారి ఆలయచరిత్రను,ప్రాచుర్యా న్ని,ఆలయానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులువచ్చే విధానాన్నిగురించి డిఆర్ఎం కు వివరించి ప్రత్యేక అర్చనలుచేసి ఆశీర్వ చనం అందజేశారు. స్వామివారి శేషవస్త్ర ములను,ప్రసాదములను అందించి శ్రీవారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్రుపాలెం రైల్వే స్టేషన్ లో శాతవాహన రైలునునిలుపుదలచేయించాలని కోరారు . ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్,మస్తాన్, అర్చకులు మురళీమోహన్ శర్మ,సాయి అభిలాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జెఐహెచ్ ఆధ్వర్యంలో సిపిఐ నేత సాబీర్ పాషాకు ఘన సన్మానం

- సిపిఐ పార్టీ పేదలతో పాటు బాధితుల పక్షాన పోరాడుతుంది
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** పేదల తోపాటు అన్ని వర్గాల బాధితుల హక్కుల కోసం నిరంతరం సిపిఐ పార్టీ పాటుపడుతూ పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేసారు. మూడవ సారి సిపిఐ కార్యదర్శిగా ఎన్నికైనందుకు శుక్రవారం కొత్తగూడెం లోని జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలొ ఆ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కేవలం కొత్తగూడెం లోనే అన్ని ముస్లిం సంఘాలు, సంస్థలు ఏకమై సిపిఐ నుంచి పోటీచేసిన కూనంనేని సాంబశివరావు కు ఐక్యంగా మద్దతు పలికి, భారీ మెజారిటీతో గెలవడానికి కారకులైయ్యారన్నారు. ఇదే కార్యాలయంలో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కూనంనేని వచ్చి నియోజకవర్గ ముస్లింలు 90 శాతం వరకు తనకు ఓటు వేసారని అప్పట్లోనే స్పష్టం చేసినట్లు సాబీర్ పాషా గుర్తు చేశారు. కేంద్రాన్ని ఏలుతున్న బిజెపి, మోడీ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో నివసిస్తున్న ముస్లింల తోపాటు దళితులు, బహుజన వర్గాలపై ప్రవర్తిస్తుందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ పరిణామాలను గమనించి గడచిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పారని స్పష్టం చేశారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతుతో మాత్రమే ఇప్పుడు బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. అందుకే బహుజన వర్గాలు ముస్లిం సంఘాలు కూడా మెలుకువగా ఉండాలని సూచించారు. కొత్తగూడెంలో ఎమ్మెల్యే కూనంనేని చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కొక్కటిగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూగర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ముస్లిం ముషావర కమిటీ పెద్దలు అబ్దుల్ రబ్, అమీర్ ఖాద్రి, జెఐహెచ్ జిల్లా అధ్యక్షులు తాజోద్దీన్ ఖాన్, మహమ్మద్ షరీఫ్, జై హెచ్ పెద్దలు షేక్ జహంగీర్ షరీఫ్, ఉమర్ ఫారూఖ్, ఆబిద్ హుస్సేన్, ఇబ్రహీం, షేక్ హబీబ్, నూర్, మజీద్, హుస్సేన్ ఖాన్,పిడుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









# 9వ రాష్ట్ర పద్మశాలి వివాహ పరిచయ వేదిక



**పాల్వంచ టౌన్ ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి వధూ వరుల వివాహ పరిచయ వేదిక ఆగస్టు 3 తేదీ ఆదివారం మధ్యాహ్నం 1:30 ల కు కెమిస్ట్ – డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ రత్న హెూటల్లో ఎదురుగా హనుమాన్ టెంపుల్ లైన్ పోచమ్మ మైదానం వరంగల్ లో నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అనంతుల లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా వందల పద్మశాలి వివాహాలు కుదిరించి ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజ సేవ చేస్తున్న ఏకైక సమస్త పరిచయ వేదిక పద్మశాలి నూతన వధూవరుల వివాహ వేదిక అని అన్నారు. నూతన వధూవరుల ఫోటో కార్డు సైజు ఫోటోతో పాటు బయోడేటా తీసుకురావాలని ఆయన తెలిపారు. పద్మశాలిల మా ద్వారా కుదిరిన వివాహాలకు ఇటువంటి కమీషన్లు గానీ బహుమతులు స్వీకరించారని ఆయన తెలిపారు.

# ఆదివాసీ గూడేల్లో ప్రతి ఇంట ఆకు పచ్చ జెండా ఎగరాలి

## ఆదివాసీల చట్టాలు హక్కులు కాపాడుకోవాలి

## తుడుం దెబ్బ గుండాల మండల అధ్యక్షులు కుంజా రమేష్ పిలుపు



**గుండాల ఆగస్టు 1 నవభూమి:** ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు ఒకటి నుంచి ఆగస్టు 9వ తారీకు వరకు ప్రతి ఆదివాసి గుండెల్లో ప్రతి ఇంట ఆదివాసి ( ఆకుపచ్చ) జెండా ఎగరాలని, అలాగే ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయాలని గుండాల మండల తుడుం దెబ్బ అధ్యక్షులు కుంజ రమేష్ అన్నారు. ఏజాన్సీలో ఆదివాసుల చట్టాలు హక్కులు తీవ్రంగా ఉల్లంగించబడుతున్నాయని అందువలన ఆదివాసులు తమ హక్కులను చట్టాలను కోల్పోతున్నారని అలా కోల్పోవడం వలన ఆదివాసుల యొక్క ఉనికి మనుగడ శాశ్వతంగా కనుమరుగ అయ్యే అవకాశం ఉందని అందువలన ఆదివాసి మేదవులు ఉద్యోగస్తులు విద్యార్థులు కూలీలు రైతులు మహిళలు యువతీ యువకులు స్వచ్ఛందంగా జాతి సేవ కొరకు ముందుకు వచ్చి కులాలకు మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా అగస్టు 9ప్రపంచఆదివాసీ దినోత్సవం విజయవంతం చేసి ఆదివాసుల ఐక్యత వర్ధిల్లేలా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, వీరభద్రం, రామకృష్ణ, శేఖర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప భక్తుడు శంకర్ రెడ్డి అకాల మరణం

## కుటుంబ సభ్యులను పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జూలై 1:** మూసాపేట్ అంజయ్య నగర్‌లో నివాసముంటున్న పంచ గిరీష భక్త సమాజ్ సభ్యులు, అయ్యప్ప గురు స్వామి శంకర్ రెడ్డి (55) గుండెపోటుతో అకాల మరణం చెందారు. తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే అమోర్ హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ విషయం తెలిసిన వెంటనే అఖిలభారత అయ్యప్ప స్వామి భక్త సంఘం అధ్యక్షులు అరుణ్ గురు స్వామి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అమోర్ హాస్పిటల్‌ను సందర్శించారు. శంకర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన ఆకస్మిక మరణం పట్ల వారు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. శంకర్ రెడ్డి మరణం పట్ల అయ్యప్ప భక్త సమాజంలో తీవ్ర విషాదం నెలకొంది

# కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ దృష్టి





**కొత్తగూడెం ఆగస్టు 1 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటీయూసీ అగ్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య (అధ్యక్షులు), కొరిమి రాజ్ కుమార్ (ప్రధాన కార్యదర్శి) కొత్తగూడెం శుక్రవారం ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా పీవీకే 5 గని వద్ద గేట్ మీటింగ్‌లో ప్రసంగించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుతో సమావేశమై కార్మిక సమస్యల పరిష్కారం కోసం చర్చించారు. పీవీకే 5 గనిలో గేట్ మీటింగ్‌లో నాయకుల ప్రసంగం పీవీకే 5 గని వద్ద ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హుమాయూన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు.

ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూగతంలో కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సాయం అందేది కాదని, కానీ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత యాజమాన్యంతో, బ్యాంకులతో చర్చించి, ప్రమాదంలో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి రూ. 1.20 కోట్లు వచ్చేలా సాధించిందని తెలిపారు. అదేవిధంగా సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి కూడా రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశామని, దీనికి కూడా సానుకూలంగా స్పందన వచ్చిందని వెల్లడించారు. జేఎంఈటీ కార్మికుల సమస్యల గురించి మాట్లాడుతూ, నియామకం సమయంలో ఒక సంవత్సరంలో సర్టిఫికెట్ సమర్పించని వారిని యాజమాన్యం తొలగించిందని, ఈ సమస్యపై గత నెల 24న ఆర్ఎల్‌సీలో చర్చించామని, వారికి త్వరలో నియామక ఉత్తర్వులు లభిస్తాయని తెలిపారు. ఇది ఏఐటీయూసీ కృషి ఫలితమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, పిట్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సాయి పవన్, వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్,బుక్య రమేష్, కుర్ర రమేష్, బివి రమణ, సందీప్, శ్రీనాథ్, ప్రసాద్, శ్రీధర్, సతీష్, మహేష్, ఆఫీస్ బేరర్ సంద బోయిన శ్రీనివాస్, ఏరియా వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ మధు కృష్ణ, ఏరియా స్టోర్ ఫిట్ సెక్రెటరీ కమల్, భూక్య రమేష్, కుర్ర రమేష్, రమణ, కే రామచందర్, నారాయణ, ఎస్ రమేష్, గంగారాం, విక్రమ్, సంజయ్, సోమేష్, సుభాష్,క్రాంతి, వి సుమన్, ధర్మారావు, రవి, అక్బర్ బాషా, మధు, మనీష్, శ్రీనివాస్, తరాల బాబురావు, సుధాకర్, పుష్ప, రోహిత్, జానీ, ఎల్ రామచందర్, సంతానం పీవీకే గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు ఇతర నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జీఎంతో చర్చలు**

పీవీకే 5 గని గేట్ మీటింగ్ అనంతరం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. వీకేఓసీ పనులను త్వరగా ప్రారంభించి, ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి తీసుకురావాలని కోరారు. అలాగే, ఓవర్ బర్డెన్ పనులు మాత్రమే ప్రైవేట్ సంస్థలకు ఇచ్చి, బొగ్గు తవ్వకం పనులను సింగరేణి సంస్థే నిర్వహించాలని డిమాండ్ చేశారు. పీవీకే గని కార్మికులకు ప్రాధాన్యం ఇచ్చి, వారి సీనియారిటీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లను వీకేఓసీలో సర్దుబాటు చేయాలని కోరారు. వర్క్‌షాప్‌లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, క్యాంటీన్, ఆర్ఓ ప్లాంట్, ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

జీఎం సానుకూల స్పందన ఏఐటీయూసీ నాయకుల సమస్యలపై జనరల్ మేనేజర్ షాలెం రాజు సానుకూలంగా స్పందించారు. త్వరలో షావల్ యంత్రాలు వస్తాయని, వీకేఓసీ పనులు ప్రారంభించి బొగ్గు ఉత్పత్తి పెంచుతామని తెలిపారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి పిలిచి ఇక్కడే సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కార్మికులకు పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా ఇన్‌ఛార్జ్ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్ పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

## ■ కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ కాపా కృష్ణ మోహన్



**పాల్వంచ ఆగష్టు 1 నవభూమి ప్రతినిది:** బనకచర్ల గోదావరి ప్రాజెక్ట్ నిర్మాణ విషయంలో తెలుగు దేశం పార్టీ మీద చేస్తున్న తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోక పోతే బిఆర్ ఎస్ నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వారి కుటుంబ సభ్యులు కేటీఆర్, హరీష్ రావు లకు తెలంగాణ లో తెలుగు దేశం పార్టీ ప్రజల మద్దతు కూడా గట్టుకొని పుట్ట గతులు లేకుండా చేయడం కాయమని తెలుగు దేశం పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ కాపా కృష్ణ మోహన్ మీడియా ముఖంగా హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ ప్రతి ఏటా గోదావరి జలాలు మూడు వేల టీఎంసీ ల నీరు వృధా గా సముద్రం లో కలిసి పోతున్న నీటిని వాడితే తప్పేంటి అన్నారు. 10 సంవత్సరాల పాటు ప్రజలు అధికారం కట్ట బెడితే, కేసీఆర్ చేత గాని పాలన చేసి తెలంగాణ ప్రజల ను మోసం చేసి, నియంత పోకడలతో అప్పుల తిప్పలు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కి నిదర్శనం గా నిలిచిందాన్నారు. కమిషన్లు కోసం కక్కుర్తి పడి క్వాలిటీ లేకుండా లోపభూయిష్టం నిర్మాణం జరిపితే పిల్లర్స్ పగిలిన దృశ్యం నిజం కాదా ! అని ప్రశ్నించారు. విచారణ కమిటీ ముందుకు హాజరు అయి ప్రాజెక్ట డ్రాయింగ్ ఇంజనీర్స్ మీద నిరంకుశ ధోరణి అహంకారం తో నేరం మోపి న ఘటనలు ప్రజలు కు తెలుసునన్నారు. కెసిఆర్ పరిపాలన మొత్తం బ్రోకర్ రాష్ట్ర సమితి గా పేరు పడ్డ మీ పార్టీకి, కుటుంబ సభ్యులకు సిగ్గు శరం లేకుండా, తెలుగుదేశం పార్టీని దురుసుతనం, మాటలు ఉపయోగిస్తూ ప్రాంతీయ విభేదాలు సృష్టించాలి అనుకుంటే తెలంగాణా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగు ప్రజలు మిమ్ములను మీ పార్టీ నీ హుస్సేన్ సాగర్ లో కలపడం తధ్యం అన్నారు. బిఆర్ఎస్ పాలన లో చేపట్టిన సంక్షేమ పథకాలు కమిషన్లు పార్టీ ఎమ్మెల్యేలకు, గులాబీ బ్రోకర్లకు పనికి వచ్చాయే తప్ప నిజమైన లబ్ధి దారులకు అందలేదు అనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశం లో టిడిపి కళ్యాణం లక్ష్మీపతి, కత్తి శీను, దుర్గారావు, మైనేని బాబు, కొండపల్లి నాగయ్య, జిల్లా నాయకులు వడ్ల ముడి పూర్ణ చంద్రరావు, మేదరమెట్ల నారాయణ, వైఆర్ రంగయ్య, అప్పారావు, తెలుగు యువత నాయకులు వీరమాచినేని నరేష్, వెంకటేష్, తోట కోటేశ్వరరావు, వీరయ్య, చనుమోలు శ్రీను, వేములపల్లి శ్రీను, పగడాల వెంకన్న పాల్గొన్నారు.